స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
99489 95556
చందాలకు
98489 66190

# జమీన్‌రైతు

సంపుటి : 78 సంచిక 51 21-12-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-


a *** hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# మజ్లిస్‌కు మోకరిల్లిన సర్కారు!

మూడు వారాలుగా రాష్ట్రంలో వైద్య రంగాన్ని సంక్షుభితం చేస్తున్న జూనియర్ డాక్టర్ల సమ్మెకు తెరపడింది. హోమ్‌మంత్రి వద్ద జరిగిన చివరి విడత చర్చలలో డాక్టర్ల సంఘం విధిలేక సమ్మె విరమించింది. అయితే ఇంత రభసకు కారకులైన మజ్లిస్ పార్టీ ఎమ్మెల్యేలిద్దరి విషయంలో ఎటువంటి చర్య తీసుకోవడానికి సాహసించలేక పోయింది ప్రభుత్వం.

మజ్లిస్ శాసనసభ్యుడు అఫ్సర్ ఖాన్ నీలోఫర్ ఆస్పత్రి వైద్యుల మీద దాడి చేయడమేకాక, నీచమైన భాషలో తిట్టడం, మహిళా డాక్టర్ల శీలాన్ని శంకించే వ్యాఖ్యలు చేయడంతో మనసు నొచ్చుకున్న డాక్టర్లు సమ్మె ప్రకటించారు. అయితే మొదట మొదట ఈ సమ్మెను ప్రభుత్వం లెక్క చేయలేదు. హైకోర్టు జోక్యం చేసుకుని డాక్టర్లకు ఒక ప్రక్క హెచ్చరికలు చేసి, మరొకప్రక్క వారి సమస్యలకు సానుభూతి చూపి పరిస్థితి సద్దుమణిగేట్లు చేసింది. ఆ వెంటనే నయాపూల్ ఆస్పత్రిలో మరొక మాజీ శాసనసభ్యుడు పాషాఖాద్రి అదే రకం దౌర్జన్యానికి దిగాడు. దానితో డాక్టర్లు మరొకసారి సమ్మెకు పూనుకున్నారు. ఈసారి మొత్తం రాష్ట్రంలోని ఆస్పత్రులన్నిటిలో సమ్మె ప్రభావం కన్పించింది. సీనియర్ డాక్టర్లు కూడా వీధులలోకి వచ్చారు. వైద్యసంస్థలన్నీ చిందరవందరై పోయాయి. వేలాది మంది నిరుపేద రోగులు ప్రత్యక్ష నరకం చవి చూశారు. సకాలంలో వైద్య సహాయం అందక ఎంతో మంది నిస్సహాయంగా ప్రాణాలు వదిలారు. కడుపునొప్పి వంటి సమస్యలతో బాధపడే వారు అనుభవించిన చిత్రహింసలు అన్నీ ఇన్నీ కావు. రోజు రోజుకు పరిస్థితి అదుపుతప్పి పోతుండడంతో ప్రభుత్వం కలవరపడక తప్పలేదు. ఆస్పత్రులలో డాక్టర్ల మీద దాడులు చేసే వారి మీద నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసే వీలు కల్పిస్తూ ఒక ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయడానికి క్యాబినెట్ తీర్మానం చేసింది. అన్ని ప్రధాన ఆస్పత్రులలో పోలీసు భద్రత కల్పించడానికి సమ్మతించింది. ఇవి రెండూ డాక్టర్లు కోరిన కోరికలలో కీలకమైనవి. వీటితో పాటుగా, తమపై దాడి చేసిన మజ్లిస్ శాసనసభ్యుల మీద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలన్నది వారి ప్రధాన డిమాండ్.

**ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం మజ్లిస్ అగ్రనేతల బెదిరింపులకు సింహగర్జన విన్న లేడి పిల్లల వలె చలించిపోయాయి.**

కానీ దాని విషయంలో మాత్రం ప్రభుత్వం నిస్సహాయురాలిగా మిగిలిపోయింది. మజ్లిస్ ఎమ్మెల్యేల మీద కేసులు పెట్టడం కాదు, కనీసం వారిని పిలిచి విచారణ చేసే ధైర్యం కూడా తనకు లేదని నిస్సిగ్గుగా ప్రకటించుకుంది ప్రభుత్వం. డాక్టర్లు మరీ గట్టిగా

తరువ 14వ పేజీలో

# చిరంజీవికి చిరు హెచ్చరిక?

చిరంజీవి రాజకీయ రంగ ప్రవేశం ఇంకా శేష ప్రశ్నగానే మిగిలిపోయి వుంది. ఎవరెన్ని రకాలుగా వత్తిడి చేసినా, ఎన్నో రూపాలలో రెచ్చగొట్ట



చూసినా ఆయన మాత్రం బెల్లం కొట్టిన రాయి వలె వుండి పోతున్నాడు. వులుకు పలుకు లేదు. వస్తానని చెప్పడు, రాననీ చెప్పడు. అసలు ఎవరితోనూ మాట్లాడడు. ఆయన్ను కలవాలని, మాట్లాడాలని రాష్ట్రంలోని రాజకీయ నేతలెందరో తహతహ లాడుతున్నారు. కానీ ఒక్కరికి కూడా చిరంజీవి ఇంటర్వ్యూ దొరకడం లేదు. ఫోన్ ప్రయత్నంలో ఆయన బావమరిది అల్లు అరవింద్ మాత్రమే లైన్‌లోకి వస్తున్నాడు. దాదాపు రెండు వారాలుగా చిరంజీవి తన ఇంట్లో కూడా వుండడం లేదట. సిటీ శివార్లలోని ఫాం హౌస్‌లో కాలం గడుపుతున్నాడని వినికిడి. తను మాట్లాడదలుచుకున్న వారిని అక్కడకే పిలిపించుకొంటున్నాడట.

చిరంజీవి మౌనం, రకరకాల పుకార్లకు దారితీస్తున్నది. వాటన్నింటిలోకి ప్రధానమైనది ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయన్ను సున్నితంగా హెచ్చరించారు అన్నది. నీకు రాజకీయాలెందుకు, ప్రభుత్వంలో ఏదైనా పనివుంటే చెప్పు, ఎక్కడైనా భూమి కావాలంటే అడుగు...ఇస్తాను, స్టూడియో కట్టుకుంటానంటే కోరిన చోట స్థలం ఇస్తాను, అంతే తప్ప రాజకీయాలలోకి రావాలని చూస్తే అనవసరంగా ఇబ్బందులు పడతావు అని సలహా ఇచ్చే ధోరణిలో సున్నితంగా హెచ్చరిక పంపాడని వదంతిగా వుంది. వైఎస్ కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి కూడా చిరంజీవి అభిమానుల వద్ద ఇదే రీతిలో మాట్లాడాడని చెప్తున్నారు. ఇవి నిజమైన వార్తలని చెప్పలేము; అట్లని నిజం కాదు అని కూడా భావించలేము. చిరంజీవి రాజకీయ ఆరంగేట్రం మీద కాంగ్రెస్‌లో చాలా కలవరం వున్న మాట వాస్తవం. రేవటి ఎన్నికలలో ఆయన పార్టీ వల్ల తమకు జరిగే నష్టం కోలుకోలేని విధంగా వుండబోతుందని ముఖ్యమంత్రి, ఆయన ఆంతరంగికులు భయపడుతున్నారు.

చిరంజీవి రాజకీయాలకు అధికంగా ప్రభావితమయ్యేది కాపు కులస్తులే కాబట్టి, వారిని బుజ్జగించే ప్రయత్నం మొదలు పెట్టింది రాష్ట్ర ప్రభుత్వం. వారిని బిసిలలో చేర్చే విషయం పరిశీలించడానికి ఒక ప్రత్యేక కమీషన్ నియామకానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటించింది. తమను బిసిలలో చేర్చమని కాపు సంఘాలు చాలా కాలం నుంచి కోరుతున్నాయి. అయితే జనాభారీత్యా చాలా అధిక సంఖ్యలో వున్న వారిని బిసి జాబితాలో చేరిస్తే, తమ అవకాశాలు క్షీణించి పోతాయని తతిమా బిసి కులాల నాయకులు అభ్యంతరం చెప్పడంతో ఇంతకాలం దాన్ని వాయిదా వేస్తూ వచ్చారు. చిరంజీవి పుణ్యాన ఆ డిమాండ్‌కు ప్రాణం వచ్చింది. అయితే ఇప్పుడు కూడా కాపులను బుజ్జగించడానికి చేసే ప్రయత్నాలు తతిమా బిసి కులాలను పార్టీకి దూరం చేసే ప్రమా

తరువ 14వ పేజీలో

హర్ష ఎలక్ట్రానిక్స్
Only Solution for Electronic Needs
అన్ని కంపెనీల టీవి స్క్రీన్స్ రిమోట్స్
సెల్‌ఫోన్ స్క్రీన్స్ D.V.D Players
Home Theatres లభించును.
Opp: Ceiko Center
Gaddamvari Street, Nellore.
Cell : 9246434801

## లోపలి పేజీల్లో...

- జనార్ధనరెడ్డికి డాక్టరేట్.
- స్వర్ణభారత్ వివరణ.
- నరకానికి నమూనా టిబి హాస్పిటల్.
- కలువాయి అయ్యోర్ల సొమ్ము స్వాహా.
- చనిపోయినా... ట్రీట్‌మెంట్.
- 'మంత్ర'కు వెళ్తే తలనొప్పి ఖాయం.



# కన్నుల పండుగగా జనార్దనరెడ్డికి డాక్టరేట్!

మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్థనరెడ్డి పేరుకు ముందు డాక్టర్ అన్న గౌరవ వాచకం జత కలిసింది. 17తేది సాయంత్రం తిరుపతిలో అత్యంత ఆత్మీయంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ పట్టా ప్రధానం చేసింది. మూడునెలల క్రితం ఇవ్వవలసిన సత్కారం ఇది. ఆ రోజు వాకాడు నుంచి తిరుపతికి బయలుదేరిన జనార్థనరెడ్డి గారిని హతమార్చడానికి నక్సలైట్లు మందుపాతర పేల్చారు. అదృష్టం బాగుండి ఆయన మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. కానీ మనసును కల్చివేసే ఆ భయానక దుర్ఘటనలో తనను ఆరాధించే అనుచరులు ముగ్గురు అసువులు బాయడం వల్ల, తిరుపతి ప్రయాణం మానుకొన్నారు. అందువల్ల ఇప్పుడు ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి మరీ ఈ సత్కారాన్ని అందజేసింది ఎస్వీ విశ్వవిద్యాలయం.

**అసంఖ్యాక అభిమానులతో కిటకిటలాడిన సభా ప్రాంగణం**

రాష్ట్ర గవర్నర్ ఎన్‌డి తివారి దీనికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. తన చేతుల మీదుగానే డాక్టరేట్ అందజేశారు. దేశంలోనే కాంగ్రెస్ వాదులందరిలోకి సీనియర్ నేత తివారి. ఉత్తర ప్రదేశ్ వంటి సువిశాల రాష్ట్రానికి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన వారాయన. దానికి మించి అసాధారణ మేధావి. రాజనీతిజ్ఞతతో పాటు భారత ఇతిహాసాలు, సంస్కృతుల మీద అమోఘమైన పాండిత్యం కల్గినవాడు. ఆ మేధస్సు సమస్తం ఆయన ప్రసంగంలో ప్రతిఫలించింది. జనార్థనరెడ్డి గారితో తనకున్న నలభైఏళ్ల పరిచయాన్ని, సాన్నిహిత్యాన్ని ప్రస్తావిస్తూ చక్కటి ఉపన్యాసం చేశారు.

జనార్దనరెడ్డిగారు కూడా అంతే హృద్యంగా మాట్లాడారు. ఎస్వీ యూనివర్శిటీ సిండికేట్ మెంబరుగా మొదలైన తన రాజకీయ ప్రస్థానంలో విద్యారంగం ఒక భాగంగా మిళితమైపోయిందని; విద్యాశాఖా మంత్రిగా పని చేయడంతోపాటు, ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కూడా విద్యాశాఖను తానే నిర్వహించానని; జాతీయ స్థాయిలో విద్యావిధానం రూపొందించడానికి ఏర్పాటు చేసిన కమిషన్‌కు ఛైర్మన్‌గా తాను సమర్పించిన నివేదికను అప్పటి ప్రధానమంత్రులు ప్రశంసించడంతో పాటు, ఆ నివేదికలోని సిఫార్సులకు అనుగుణంగా కేంద్రస్థాయి విద్యా పథకాల రూపకల్పన చేశారని చెప్పారు జనార్దనరెడ్డి గారు. తన పినతండ్రి నేదు

తరువ 14వ పేజీలో



జనార్దనరెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న రాష్ట్ర గవర్నర్ నారాయణదత్ తివారీ.

# స్వంతానికి కాదు - స్వర్ణభారత్ కోసం!

బిజెపి జాతీయ నాయకుడు ఎం.వెంకయ్యనాయుడు ప్రభుత్వం నుంచి పదెకరాల భూమి తీసుకున్నాడని గత వారం 'జమీన్‌రైతు' ప్రచురించిన వార్తపై స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వాహకులు సుదీర్ఘ వివరణ ఇచ్చారు. స్వర్ణభారత్ ట్రస్ట్ తరపున అంతర్జాతీయ స్థాయి విద్యాలయం నెలకొల్పాలని వెంకయ్యనాయుడుకి చాలా కాలం నుంచి కోరిక వుండేది. అయితే అంత వున్నత స్థాయిలో, ఆ ఖర్చు భరించే స్థోమత నెల్లూరీయులకు వుండదని నిపుణులు నిర్ధారించడంతో, ఆ ప్రతిపాదన విరమించుకున్నారు. అయితే దాని స్థానంలో వృత్తి విద్యాసంస్థ నెలకొల్పాలని నిర్ణయం తీసుకున్నారట. నెల్లూరు నుంచి మద్రాసు వరకు వున్న భారీ పరిశ్రమలలో ఏ ఏ రకాల వుద్యోగాలకు అవకాశాలున్నాయో సర్వే చేయించి, వాటికి అనుగుణంగా శిక్షణ ఇచ్చే పారిశ్రామిక విద్యాసంస్థ ఒకటి; నర్సులు, లాబొరేటరి నిపుణులు, ఫిజియోథెరపి తదితర పారా మెడికల్ వృత్తులలో శిక్షణా సంస్థ; ఒక సాధారణ పాఠశాల నెలకొల్పబోతున్నారిక్కడ. మాగుంటి రాజేంద్రప్రసాద్, మాట్రిక్స్ ప్రసాద్, విజ్ఞాన్ రత్తయ్య వంటి వదాన్యులు వీటి ఆర్థిక భారం మోయడానికి సిద్ధపడ్డారట. అందుకోసం దాదాపు ఇరవై ఎకరాల ప్రయివేటు భూమి రైతుల నుంచి కొనుగోలు చేశారు. అయితే జాతీయ రహదారికీ, ఆ భూమికి మధ్య కొంత ప్రభుత్వ భూమి వుండడంతో, దారి కోసం దరఖాస్తు చేశామని; అందుకు మార్కెట్ ధర చెల్లిస్తామని కూడా పేర్కొన్నామని స్వర్ణ భారత్ నిర్వాహకులు చెప్పారు.

దీనికి అదనంగా, అక్కడొక సరస్వతి మందిరం నిర్మించాలన్న ఆలోచనతో మరికొంత భూమి అడిగామని; దానికీ మార్కెట్ రేటు కడతామని చెప్పామని తెలియజేశారు.

ఇవి రెండూ కాక, తాము కొన్న

తరువ 14వ పేజీలో










## జొన్నవాడలో అనాధ వృద్ధుల ఆశ్రమం

పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలో మరో మంచి పనికి శ్రీకారం జరిగింది. జీవనసంధ్యలో ఎవరూ పట్టించుకోక నా అనే వారు లేక దిక్కుమొక్కూ లేకుండా వున్న వృద్ధుల కోసం ప్రియదర్శిని అనాధ వృద్ధుల ఆశ్రమం ఏర్పాటయ్యింది. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ ఈ వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయ

### మంచి పనికి శ్రీకారం

డం విశేషం. అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసిన పిల్లలు పెద్దయ్యాక తల్లిదండ్రులు భారమని తలచి వారి మానాన వారిని వదిలి వేసిన వృద్ధులను, ఏ ఆధారంలేని వారికి ఇక్కడ ఆశ్రయం లభిస్తుంది. జిల్లాలోని అనాధ వృద్ధులతోపాటు, పుంగనూరు, ప్రకాశం, నెల్లూరు ప్రాంతాల నుండి ముప్పై మందికి పైగా వృద్ధులకు ఇప్పటికే ఇక్కడ చోటు కల్పించారు. మూడు పూటలా భోజన సదుపాయం, బట్టలు ఇవ్వడంతో పాటు బుట్టలు, చాపలు

తొరవ 14వ పేజీలో



నెల్లూరులో జరిగిన సిపిఐ 21వ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నారాయణ. ప్రక్కన రామకృష్ణ, వెంకయ్య తదితరులున్నారు.

## పర్మిట్లులేని ఇసుక లారీలు

జిల్లాలో ఇసుక అక్రమ తరలింపు జోరుగా సాగుతున్న విషయం తెలిసిందే. ఇసుక లోడుతో పోయే లారీలు మితిమీరిన వేగంతో అడ్డు అదుపు లేకుండా పోతున్నాయి. ఆ లారీల స్పీడు చూస్తే భయం గొలుపుతుంది. నెల్లూరు రూరల్ మండలం దేవరపాళెం పంచాయితీ పరిధిలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్న

### కల్వర్టులు తునాతునకలు

తమిళనాడు రెడ్‌హిల్స్‌కు చెందిన టిఎన్ 20 - ఎఎఫ్ 3555 అనే నెంబరు గల లారీ వేగంగా వెళ్తూ వడ్డిపాళెం వద్ద కల్వర్టును ఢీ కొట్టింది. ఆ సమయంలో రోడ్డుపై జన సంచారం లేక పోబట్టి సరిపోయింది. లేదంటే ప్రమాదానికి గురయ్యేవారు. కల్వర్టును ఢీ కొనడంతో లారీ డ్రైవర్, క్లీనర్‌లకు మాత్రం స్వల్ప గాయాలయ్యాయి. జిల్లా అధికారులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోక పోవడంతో ఏదైనా మతలబు దాగి వుందా అనే అనుమానాలు సామాన్య జనం వ్యక్తం చేస్తున్నారు.

# అయ్యోర్ల సొమ్ము తిన్నదెవరు?

ఉపాధ్యాయుల జీతాల నుంచి కొంత మొత్తాన్ని జిపిఎఫ్ ఖాతాలో జమ చేయడం సర్వ సాధారణం. ఈ ఖాతాలో జమ చేసిన మొత్తం ఎనిమిదేళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఎటు పోయిందో తెలియకపోవడం విద్యా శాఖ అధికారులు, ట్రెజరీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. 1996-97 సంవత్సరంలో కలువాయి మండలంలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన 26 మందికి తమ జిపిఎఫ్ ఖాతాలో వుండాల్సిన లక్షలాది రూపాయల సొమ్ము ఏమైందో తెలియక అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఈ టీచ

### కలువాయిలో జిపిఎఫ్ సొమ్ము మాయం

ర్లకు పిఎఫ్ నెంబర్లు రాక పోవడంతో 1999 - 2000 సంవత్సరంలో ప్రభుత్వం ప్రకటించిన మూడు విడతల డిఎ బకాయిలను సస్పెన్స్ అకౌంట్‌లో జమ చేసినట్లు అధికారులు చెప్పారు. పిఎఫ్ నెంబర్లు వచ్చాక ఆ మొత్తాన్ని సస్పెన్స్ అకౌంట్ నుంచి జిపిఎఫ్ ఖాతాలకు మళ్లించమని కోరగా అసలు ఆ అకౌంట్‌లోనే ఏ సొమ్ము జమకాలేదని అధికారులు చావు కబురు చల్లగా చెప్పడంతో ఆ ఉపాధ్యాయులు ఖంగుతిన్నారు. దీనిపై టీచర్లు నిలదీయడంతో ట్రెజరీలో కట్టినట్లు రశీదు తీసుకొని వస్తే పరిశీలిస్తామని జడ్పీ అధికారులు, ఫైళ్లను వెతకాలని ట్రెజరీ అధికారులు చెబుతుండడంతో పాపం ఉపాధ్యాయులు స్వయంగా తమ ఖాతాలలో

తొరవ 14వ పేజీలో



నెల్లూరు ఏసి స్టేడియంలో ఇండోర్ స్టేడియం పనులను పరిశీలిస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి, కలెక్టర్ రవిచంద్ర తదితరులు.



వరద సాయం అందలేదంటూ నెల్లూరు కార్పొరేషన్ 50వ డివిజన్ పరిధిలోని మహిళలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం.

## పురాతన ఆచారానికి మంగళం

అర్చకులు, అధికారుల తీరు వల్ల కొన్ని సంవత్సరాల నుండి వస్తున్న ఆచార సాంప్రదాయాలకు పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడ శ్రీమల్లిఖార్జున స్వామి సమేత కామాక్షితాయి ఆలయంలో గండి పడింది. ఎంతో చరిత్ర, ప్రాశస్త్యంగల జొన్నవాడ ఆలయంలో కామాక్షితాయికి ప్రతినిత్యం ఆచారం ప్రకారం పలురకాల పూజలు జరుగుతుంటాయి. స్వామివార్లకు నిత్య కృత్యాలలో భాగంగా పెన్నాజలంతో

### కశ్యపతీర్థం ఇవ్వరేమి?

అభిషేకం చేసి ఆ తీర్థాన్ని కశ్యపతీర్థంగా భక్తులకు ఇస్తారు. వేద మంత్రాల నడుమ మంగళ వాయిద్యాలతో పెన్నా నదిలోని నీటిని తీర్థపు బిందెతో తీసుకొని వచ్చి ఆ జలంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేస్తారు. దీనినే కశ్యపతీర్థం అంటారు. తరతరాల నుండి వస్తున్న ఈ ఆచారాన్ని అర్చకులు ఉల్లి ఒక్కినారు. దాదాపు గత ఎనిమిదేళ్లుగా కశ్యపతీర్థానికి అర్చకులు మంగళం పాడినా పట్టించుకున్న అధికారులు, పాలకులు గానీ లేరు. కశ్యపతీర్థం తీసు

తొరవ 14వ పేజీలో

## నడిరోడ్డులో విద్యుత్ స్తంభాలు

ఎంకి పెళ్లి సుబ్బి చావు కొచ్చిందన్నట్లుగా వుంది బుచ్చిరెడ్డిపాళెంలో ఆర్‌అండ్‌బి, విద్యుత్‌శాఖ అధికారుల తీరు చూస్తుంటే. బుచ్చి - ముంబాయి రోడ్డు పనులు గత కొంతకాలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ రోడ్డు నిర్మాణం కారణంగా బుచ్చిలో ట్రాఫిక్ జామ్ అవుతున్నది. దీనికి తోడు అధికారుల తీరు కారణంగా ఈ రోడ్డుపై ప్రయాణించే వారు ప్రమాదాలకు గురికావాల్సిన పరిస్థితి నెలకొనింది. రోడ్డు నిర్మాణం సందర్భంగా అక్కడ వుండే టెలిఫోన్, కరెంటు స్తంభాలు పక్కకు జరపాల్సి వుంది. కొన్ని కరెంటు స్తంభాలను, టెలిఫోన్ స్తంభాలను తొల

### ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టదా?

గించిన అధికారులు జొన్నవాడ సెంటర్‌లో మూడు కరెంటుస్తంభాలు రోడ్డుకి అడ్డంగా అలాగే వుంచారు. రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు ఆ స్తంభాలను అలాగే వుంచి సిమెంటు రోడ్డు వేశారు. ఈ రోడ్డుపై తిరిగే వాహనాలకు రాత్రివేళల్లో ఈ స్తంభాలు కనపడక పోవడంతో తరచూ ప్రమాదాలు

తొరవ 14వ పేజీలో



నెల్లూరులో జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్థంతి సభలో మాట్లాడుతున్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. ప్రక్కన ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, వైటి నాయుడు, వెంకటస్వామి నాయుడు.

# కూటికోసం కోటిపాట్లు!




పూర్వం రాజుల కాలంలో విదూషకులు ప్రత్యేకంగా వుండేవారు. హాస్యోక్తులతో రాజును, సభికులను రంజింపజేయడం వారి విధి. రాజులు పోయినా... రాజ్యాలు పోయినా హాస్యాన్ని పండించే వారు చలన చిత్ర రంగంలో పెద్ద నటులుగా వెలుగొందుతున్నారు. కూటి కోసం కోటి విద్యలు అన్నట్లు వెండితెరపై వీరు చేసే హాస్య ప్రదర్శనలన్నీ పొట్ట కూటి కోసమే. మారుతున్న కాలానికి అనుగుణంగా వివిధ వ్యాపార సంస్థలు తమ వ్యాపారాభివృద్ధి కోసం పడరానిపాట్లు పడుతున్నాయి. దీనిలో భాగంగానే వినియోగదారులను ఆకట్టుకొనేందుకు కొత్త కొత్త టెక్నిక్‌లను ఆశ్రయిస్తున్నారు. అలాంటిదే బఫూన్ వేషధారణతో అంగళ్ల ముందు కనిపించే వారు. భారీ కాయంతో, పెద్ద పొట్టని, వింతైన శరీరాకృతిని పోలివుండే ఈ విచిత్ర వేషదారు అభినవ విదూషకులు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. షాపులకు వినియోగదారులు వచ్చేలా, వారిని ఆకట్టుకొనేలా వారు చిత్రవిచిత్ర హావభావాలు ప్రదర్శిస్తున్నారు. పిల్లలకు వీరిని చూడగానే నవ్వొచ్చేలా వుంటారు. ఉదయం నుంచి రాత్రి వరకు షాపుల ముందు నిలబడి ఆకట్టుకొనే వీరిని చూస్తే నవ్వొస్తున్నా; వీరు పడే బాధల గూర్చి ఆలోచిస్తే కంటనీరు వస్తుంది. ఒళ్లంతా గాలిఆడని దుస్తులను ధరించి రోజంతా విచిత్ర వేషాన్ని వేసుకొని నిలబడి వుండాలంటే నరకం కనపడుతుంది. చెమటతో ఒళ్లు ముద్దవుతున్నా ఊపిరాడని విధంగా వున్నా సాయంత్రానికి తమ కుటుంబాన్ని పోషించే మొత్తం రాక వీరు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఈ వేషంతో రోజంతా వుండటం వల్ల చర్మ సంబంధ సమస్యలు తలెత్తుతాయని డాక్టర్లు చెబుతున్నారు. కూటి కోసం ఎన్ని పాట్లో?

# హౌసింగ్ బోర్డు కాలనీలో శిథిల కళ!

నెల్లూరు నగర శివారు ప్రాంతంలోని కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ అభివృద్ధి చెందకపోగా దీన స్థితిలో వుంది. ఆసియాలో అతి పెద్ద హౌసింగ్‌బోర్డుకాలనీ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి కాగా రెండోది నెల్లూరులోని కల్లూరుపల్లి కాలనీ. పేరు గొప్ప ఊరు దిబ్బ పోలిక కల్లూరుపల్లి కాలనీకి అచ్చుగుద్దినట్లు సరిపోతుంది. ఇక్కడ నీళ్లు పడవని ఆరంభంలోనే జియాలజిస్టులు చెప్పినా వారి మాటలను పెడచెవిన పెట్టి రెండువేల ప్లాట్లలో 1600 పైగా గృహాలను నిర్మించారు. దీనికోసం 275 ఎకరాలను, ఎకరా 15వేలు వంతున కొన్నారు. 1980 సంవత్సరంలో నిర్మాణపనులు చేపట్టాలనుకొన్నా 1983వ సంవత్సరంలో ఇవి మొదలయ్యాయి. నీటి సమస్య మూలంగా 1989 నాటికి గృహ నిర్మాణాలు పూర్తయ్యాయి. క్యూరింగ్ లేకపోవడంతో ఇళ్లు అధ్వాన్నంగా తయారు కావడంతో ఇక్కడ చేరేందుకు ఎవరూ ముందుకు రాలేదు. 1992లో ఉప లోకాయుక్త విచారణ జరిపి గృహాల రేటు తగ్గించడంతో ఆర్టీసి, షార్ వుద్యోగులు మరి కొంతమంది ఇక్కడ చేరారు. నాసిరకం రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణ లోపాలు



ఈ గృహాలలో కాపురమెవరైనా వుంటారా?

నెల్లూరులో రియల్‌ఎస్టేట్ బూమ్ వచ్చినా కల్లూరుపల్లిలో ఇళ్ల రేట్లు పెంచలేకపోయాయి. ఈ హౌసింగ్ బోర్డు కాలనీ గృహ నిర్మాణ శాఖ చేపట్టే చెత్త నిర్మాణాలకు నమూనాగా నిలచింది.

# సర్వోదయను చుట్టుముట్టిన ప్రకటనల వివాదం

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే విద్యాసంస్థలను సరస్వతి నిలయాలు అంటారు. అలాంటి విద్యాసంస్థలు నేడు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, హైస్కూళ్ల వైపు తమ పిల్లలను పంపకుండా చిన్ననాటి నుంచే మమ్మీ, డాడీ అనే ఇంగ్లీషు మీడియం స్కూళ్లకు పంపేందుకు ఎక్కువ మంది తల్లిదండ్రులు మొగ్గుచూపుతున్న విషయం తెలిసిందే. దీనిని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నాయి. స్పెషల్ ఫీజులు, ప్రత్యేక తరగతులు ఇలా రకరకాల పేర్లతో విద్యార్థులను ఆకట్టుకొని విద్యావ్యాపారాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నాయి. కొత్తగా కళాశాలలకు ఈ జాడ్యం పట్టింది. జూనియర్, డిగ్రీ కళాశాలలను ప్రైవేట్ విద్యా సంస్థలు నిర్వహిస్తున్నాయి. ఇంతటి పోటీలోనూ నెల్లూరు విఆర్‌సి, సర్వోదయా కళాశాలలు పేద, మధ్య తరగతి విద్యార్థులకు కొద్దో గొప్పో విద్యనందిస్తున్నాయనే చెప్పవచ్చు. ఉదాత్త ఆశయంతో నెలకొల్పిన శ్రీసర్వోదయ కళాశాల తరచూ వివాదాలలో చిక్కుకొంటుంది. మొన్నటివరకు కళాశాల అధ్యాపకుల మధ్య వివాదం చెలరేగి ఒకరినొకరు విమర్శించుకొని ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకొన్న విషయం




నిరంతరం వార్తల్లోని కాలేజీని నేను?

తరువ 14వ పేజీలో

# రైళ్లలో జనరల్ బోగీలేవి?

చెన్నై తిరుపతి నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్య మరీ తక్కువగా వుండడంతో ప్రయాణీకులకు తిప్పలు తప్పడం లేదు. చెన్నై నుంచి హైదరాబాద్‌కు వెళ్లే చార్మినార్ ఎక్స్‌ప్రెస్, తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే తిరుమల ఎక్స్‌ప్రెస్‌లతోపాటు శని, ఆదివారాల్లో తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌లలో రెండు జనరల్ బోగీలు మాత్రమే వుంటాయి. వీటిలో ఒకటి ఇంజన్ వెనుక, మరొకటి గార్డు పెట్టె వెనుక వుంటాయి. నారాయణాద్రి, తిరుమల ఎక్స్‌ప్రెస్‌లలో జనరల్ బోగీలు తిరుమలలోనే క్రిక్కిరిసి పోతాయి. చెన్నై నుంచి వచ్చే హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, గూడూరు నుంచి కదిలే సింహపురి ఎక్స్‌ప్రెస్‌లోనూ ఇదే పరిస్థితి వుంటుంది. దీంతో మిగతాస్టేషన్లలో జనరల్ బోగీల్లో జనం ఎక్కలేని పరిస్థితి వుంది. టిసిలు ఈ పెట్టెల్లో ఎక్కి టిక్కెట్లు చెక్‌చేసే పరిస్థితి ఈ రైళ్లలో లేదంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. బస్సు టిక్కెట్ ఎక్కువగా వుండడంతో రైళ్లను ఎక్కాలని స్టేషన్‌కు వచ్చేవారు జనరల్ బోగీలు నిండడంతో ఎక్కలేకపోతున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చెన్నై, తిరుపతిల నుంచి బయలుదేరే ఎక్స్‌ప్రెస్ రైళ్లలో మరో రెండు జనరల్ బోగీలు ఏర్పాటుకు నెల్లూరు ఎమ్మీ పనబాకలక్ష్మి, రైల్వే మంత్రి లాలూప్రసాద్‌ను ఒప్పించాల్సి వుంది.



ఉత్తరక్రియలు

మంచి మనిషి, మా ఇంటి దైవం
మా తల్లి గారైన
ఈపూరు కమలమ్మ గారు
తేది 12-12-2007 బుధవారం నాడు స్వర్గస్తురాలైనారు.
వారి పవిత్ర ఆత్మకు చిర శాంతిని కలుగచేయమని
భగవంతుని ప్రార్థిస్తున్నాము.

-: ఉత్తరక్రియలు :-

తే 26-12-2007 ది బుధవారం శిలాప్రతిష్ఠ
తే 27-12-2007ది గురువారం పెద్దకర్మ

నెల్లూరు, వేదాయపాలెంలోని లిల్లి లిటిల్ ఫ్లవర్ స్కూల్ దగ్గర
మా వసతిగృహమునందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

స్వర్గీయ ఈపూరు కమలమ్మ

ఈపూరు చిననారాయణరెడ్డి

లిల్లి లిటిల్ ఫ్లవర్ స్కూల్, వేదాయపాలెం, నెల్లూరు. ఫోన్ : 2328334

# డిఇఓ ఆఫీసులో ఫైళ్లకు రెక్కలు!




వివాదాలకు కేంద్ర బిందువు.

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అవినీతి గురించి ఎన్నిసార్లు చర్చించుకొన్నా కొత్త కొత్త కథనాలు వెలుగులోకి వస్తూనే వుంటాయి. కుక్కతోక ఎంత తీసినా వంకరే అన్న చందంగా డిఇఓ కార్యాలయంలోని కొందరు లంచగొండుల తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాల నుంచి జలగల్లాగా అందినంత పిండుకొనే ఈ ముద్దుర్లు కొత్తగా మాయలఫకీర్లు అయ్యారు. జిల్లా వ్యాప్తంగా పలు విద్యా సంస్థలు ప్రభుత్వ గుర్తింపు కోసం, గుర్తింపును రెన్యువల్ చేసుకొనేందుకు ప్రతి సంవత్సరం దరఖాస్తు చేసుకొన్న వివరాలు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తగిన పేపర్లను జత చేసి డిఇఓ కార్యాలయానికి అందజేస్తారు. ఆయా విద్యా సంస్థలు అందజేసిన వివరాలు, వారి ఫైళ్లు వున్నట్లుండి కనపడకుండా పోయాయి. అధికమొత్తంలో డబ్బులు గుంజేందుకు అలవాటు పడ్డ కార్యాలయ సిబ్బంది కొత్తగా తమ చేతివాటం ప్రదర్శించి అవసరమైన ఫైళ్లను మాయం చేస్తున్నారు. రికగ్నైజేషన్ కోసం వచ్చిన విద్యా సంస్థల యాజమాన్యాలకు మీ ఫైళ్లు కనపడడం లేదని అక్కడి సిబ్బంది చెబుతుండడంతో వారు విస్తుపోతున్నారు. ఇచ్చినవి ఇచ్చినట్లే ఎలా మాయమవుతున్నాయి? ఫైళ్లకేమైనా కాళ్లు వచ్చాయా అంటే అంతా సిబ్బంది మహిమ. మాయలోళ్ల మాదిరిగా తగిన బరువు చేతిలో పడగానే ఛూ.... మంత్ర కాళీ అన్నట్లు తిరిగి ఫైళ్లు కనపడుతున్నాయి. కలువాయికి చెందిన ఒక విద్యాసంస్థ, నెల్లూరు నగరం, చుట్టు పక్కల ప్రాంతాలలోని విద్యా సంస్థల యాజమాన్యాలకు ఈ అనుభవం ఎదురైంది. డిఇఓ కార్యాలయంలోని మాయల ఫకీర్లకు బడిత పూజ చేసే వాళ్లు లేకుండా పోయారు. అందువల్లే వారు ఆడిందే ఆట పాడిందే పాటగా వుంది.



కిరణ్‌కుమార్ హత్యకేసు నిందితులతో నగర డిఎస్పీ, సిఐ.

# కిరణ్‌కుమార్ హత్య కేసులో మిస్టరీ!

నెల్లూరు కపాడిపాళెంకు చెందిన ఊటుకూరు కిరణ్‌కుమార్ కిడ్నాప్, హత్యకేసు పోలీసులకు గుదిబండగా మారింది. కిరణ్‌కుమార్‌ను ఆయన స్నేహితులు అరుణ్‌చంద్ర, శివ, ప్రవీణ్‌లు ఆగస్టు 30వ తేదీ కిడ్నాప్‌చేసి చంపి శవాన్ని మైపాడు బీచ్ దగ్గర సముద్రంలో వేసారన్నది అభియోగం. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని కిరణ్‌కుమార్ మృతదేహం కోసం వేట ప్రారంభించారు. ఈ హత్య కేసులో ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్న అరుణ్‌చంద్రను పోలీసులు మైపాడు బీచ్‌కు తీసుకొని వెళ్లి శవాన్ని ఎక్కడవేసారన్న విషయం అడిగి తెలుసుకొన్నారు. పోలీసులు మృతదేహాన్ని గుర్తించకుండా ఎంత మందిని అరెస్ట్ చేసినా ఫలితం వుండదని, న్యాయస్థానంలో కేసు నిలవాలంటే మృతదేహం గానీ, కనీసం అస్థికలైనా దొరకాలని సీనియర్ న్యాయవాదులు చెబుతున్నారు. వాస్తవానికి సముద్రంలో చిన్న వస్తువేసినా ఒడ్డుకు కొట్టుక రావడం ఆనవాయితీ. కిరణ్ కుమార్ శవం ఒడ్డుకు రాకుండా ఎటు కొట్టు కెళ్లిందనేది సమాధానం లేని ప్రశ్నగా మారింది. పోలీసులు ఈ కేసును తారు మారు చేయను గందరగోళం సృష్టిస్తున్నారనేది మృతుడి కుటుంబీకుల వాదన. కేసును సిబిసిఐడికి అప్పజెప్పమంటున్నారు. ఈ కేసు వెనుక మిస్టరీ వుండడం వల్ల కేసును సిబిసిఐడికి ఇవ్వడమే ఉత్తమమనొచ్చు.



మళ్లీ వెలిగేదెప్పుడో?

# ట్రాఫిక్ సిగ్నల్స్‌కు మంగళం

నెల్లూరు మునిసిపాలిటీ కార్పొరేషన్ అయ్యాక సరికొత్త హంగులు సంతరించుకోవాల్సిందిపోయి; గతంలో వున్నవి తుడిచిపెట్టుక పోతున్నాయి. పాత ఎస్పీలు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, కనకమహల్, విఆర్‌సి, కెవిఆర్ పెట్రోల్‌బంక్, హరనాథపురం సెంటర్లలో దాతల సహకారంతో అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. వీటివల్ల ట్రాఫిక్ కానిస్టేబుళ్లపై భారం తగ్గింది. ఒక్కో జంక్షన్‌లో ఒక్కో ట్రాఫిక్ కానిస్టేబుల్ వుంటే సరిపోయేది. సిగ్నల్ మూలంగా ట్రాఫిక్ కదలడం, ఆగడం బాగానే వుండింది. రోడ్ల విస్తరణ అంటూ ట్రాఫిక్ సిగ్నల్ వినియోగించడం మానడంతో అవి మరమ్మత్తులకు గురయ్యాయి. ఆ తర్వాత వాటిని పీకి పారేసి ఈ జంక్షన్‌లలో ఆధునిక అందాలంటూ వివేకానందరెడ్డి తన అనుచరులకు పది రూపాయలొచ్చే ఫౌంటెన్ల నిర్మాణాన్ని ప్రతిపాదించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ తీసాక ముఖ్యమైన ట్రాఫిక్ పాయింట్లలో ముగ్గురు కానిస్టేబుళ్లు, ఇద్దరు హోమ్‌గార్డులను నియమించినా ట్రాఫిక్‌ను నియంత్రించలేకున్నారు. ఉదయం, సాయంత్రం ప్రధాన పాయింట్లలో ట్రాఫిక్ నిలచిపోయి జనం పడే బాధలు వర్ణనాతీతంగా వున్నాయి. రోడ్ల విస్తరణ తర్వాత వీటి సంగతి చూస్తానని నగర ఏలిక చెబుతుండడంతో పోలీసుఅధికారులు ఈ విషయమై నోరు మెదపడం లేదు. లక్షల రూపాయల విలువచేసే ట్రాఫిక్ సిగ్నల్స్‌ను మూలన పడేయించిన ఘనత నేతలదే కావడం మనం ఘనంగా చెప్పుకొందాం.

# పాప చనిపోయినా... బిల్లు కోసం ట్రీట్‌మెంట్!

నెల్లూరు సిఐ రాంబాబు ఎమ్మెల్యే నుంచి ఫోనుతోపాటు తనకు పెద్ద మొత్తం వచ్చే ఏ కేసునైనా తారుమారు చేయడం, అవసరమైతే బాధితులను భయపెట్టేయడం చేస్తున్నారు. 15వ తేదీ పొగతోటలోని రవి చిన్న పిల్లల ఆసుపత్రిలో ఆయన దౌర్జన్యాన్ని చూసి జనం పోలీసుల మొఖాన ఉమ్మేసారు. డాక్టర్ల నిర్లక్ష్యమే తమ బిడ్డ ప్రాణం తీసిందంటూ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవడం చూసే వారి కళ్లు చెమర్చాయి. ఈ సమయంలోనే అక్కడకు వచ్చిన పోలీసుల వైఖరి మాత్రం అందరికి ఆగ్రహాన్ని తెప్పిచ్చింది. రవికుమార్ హాస్పిటల్‌లో వెంకటరెడ్డిపాళెంకు చెందిన వారు తమ పసికందును చేర్పించారు. చేర్పిననాడే మీ వల్ల కాకపోతే చెప్పండి మేము మద్రాసుకు తీసుకొని పోతామని చెప్పారట. దీనికి హాస్పిటల్ వైద్యులు అవసరంలేదని, తాము చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారట. 15వ తేదీ శనివారం పాపకు ఎలా వుందని అడిగితే ఇంటెన్సివ్ కేర్‌లో వుంచాం... ఫర్వాలేదన్నారట. సాయంత్రానికి అనుమానం వచ్చిన పాప తల్లిదండ్రులు చూస్తే పాప చనిపోయి వుంది. ఆ దృశ్యాన్ని చూసిన వారి కడుపు మండిపోయింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే పాప ప్రాణం పోయిందంటూ ఆస్పత్రి వైద్యులను శాపనార్థాలు పెట్టారు. అప్పటికే ఆస్పత్రిని నిర్వాహకులు పాప తరపున వాళ్లు ఏమైనా చేస్తారేమోనని భయపడి పోలీసులకు సమాచారం అందించ

తారువ 14వ పేజీలో

# శ్రద్ధాంజలి



శ్రీ కారెంపూడి శ్రీనివాసులు రెడ్డి గారు

మరణం 15-12-2007

కన్న తండ్రిలా చూసుకొని, కంటికి రెప్పల కాచుకొని

అపారమైన ప్రేమానురాగాలు చవిచూపారు

మీ

అకాల మరణం మాహృదయాలను కలిచివేసింది

దివ్య లోకాలలో మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని

భగవంతుని ప్రార్థిస్తున్నాము

-: నిన్ను నిత్యం తలచుకునే :-

(వేణుంబాక) సుస్మిత B.E - సోమవరపు సందీప్‌రెడ్డి B.E

సోమవరపు సుధాకర్‌రెడ్డి - వినీల

సోమవరపు శ్రీకాంత్‌రెడ్డి

# ఆసిన్‌లో మార్పు!



మలయాళీ ముద్దుగుమ్మ ఆసిన్‌ను తెలుగు, తమిళ ప్రేక్షకులు ఆదరించడంతో అగ్రహీరోయిన్ అయ్యింది. తెలుగు, తమిళ భాషల్లో విజయం సాధించిన గజిని చిత్రాన్ని అమీర్‌ఖాన్ హీరోగా హిందీలో రూపొందిస్తూ ఆసిన్‌నే హీరోయిన్‌గా ఎంచుకొన్నాడు. ఈ మధ్య వరకూ అందరితో కలివిడిగా వుండిన ఆసిన్ స్టార్ ఇమేజ్ వచ్చాక తన ప్రవర్తన పూర్తిగా మార్చుకొందట. తెలిసిన వాళ్ళ కనపడినా చూసీ చూడనట్లు పోతుందట. మీకు సన్నిహితులెవరని అడిగితే 'నాన్న' అని చెప్పింది. గతంలో హీరోయిన్ గోపికతో షూటింగ్ స్పాట్‌లలో గంటల తరబడి కబుర్లాడిన ఆసిన్ ప్రస్తుతం గోపికను చూసినా చూడనట్లే పోతుండడం తమిళ పరిశ్రమలో చర్చనీయాంశమయ్యింది.

# అవును... తిరుగుతున్నాను!



క్రిష్ చిత్ర విజయం హీరోయిన్ ప్రియాంకచోప్రాను వెనక్కితిరిగి చూసుకోకుండా చేసింది. అందంలోనూ... ఆరటోతలోనూ ముందుండే ప్రియాంక చోప్రా తన బాయ్ ఫ్రెండ్‌తో కలసి తిరిగే విషయాన్ని ఏమాత్రం దాచుకోకుండా చెబుతుంది. హర్మన్ బవేజాతో స్నేహం గూర్చి ఒక్కొక్కరు ఒక్కోలా మాట్లాడుతున్నారు. చాలా చిక్కు ప్రశ్నలేస్తున్నారు. మీ జీవితంలోకి బవేజా ఎప్పుడు వస్తాడు అంటున్నారు. కచ్చితంగా చెప్పలేను. అయితే ఒకటి మాత్రం నిజం. నేను హర్మన్ బవేజాకు దగ్గరయ్యాను: ఆయనతో కలసి తిరుగుతున్నాను. ఎప్పుడు ఏం జరుగుతుందో మీరే వేచి చూడాలంటుంది. ఇప్పటి వరకు వచ్చిన అవకాశాలు, సాధించిన విజయాలతో సంతోషంగా వున్నాను. ప్రతి రంగంలోనూ పోటీ వుంది. నా వరకు నేను ఆరోగ్యకరమైన పోటీనే కోరుకొంటున్నాను. నేను చేసే ప్రతి చిత్రం ఒక పరీక్షలా భావిస్తాను. ప్రస్తుతం నేను మంచి స్థితిలోనే వున్నా భవిష్యత్తులో ఏమవుతుందో చెప్పలేనంది ప్రియాంకచోప్రా.

# సుఖంగా వున్నా...



పెళ్లి తర్వాత హీరోయిన్ ఐశ్వర్యారాయ్ బిజీగా నటిస్తూనే వుంది. 2008 డిసెంబర్ వరకు ఆమె డైరీలో ఖాళీనే లేదు. ఇటీవల ఆమె పెళ్లి, తన కొత్త కాపురం తాలూకు అనుభూతులను విలేకరులకు వివరించింది. వివాహం అనేది జీవితానికి పరిపూర్ణతనిస్తుంది. వివాహబంధం ఎంతో గొప్పది. అమితాబచ్చన్, జయాబచ్చన్ కోడలి హోదా అనేది ఎంతో హుందాగా భావిస్తాను. ఇక మా ఆయన అభిషేక్‌బచ్చన్ ఎంత మంచోడో. చెప్పడానికి మాటలు చాలవు. అభి ముఖంలోని కళ నన్ను కట్టి పడేస్తుంది. అత్తగారి అభిమానం, ఆప్యాయతల్నీ మరచిపోలేను. మామగారి వాత్సల్యం మరువలేను. మెట్టినింట్లో వున్నా పుట్టినిల్లునే తలపిస్తోంది ఇక్కడి వాతావరణం. ఇంతటి సుఖసంతోషాలను నేను కోటానుకోట్లు పారితోషికం తీసుకున్నప్పుడూ పొందలేదంటే నమ్మండి అంటోంది. నమ్ముదామా?

# దేవుడిచ్చిన అందమిది!



నెల్లూరీయుడు కోదండరామిరెడ్డి తన కుమారుడు వైభవ్‌ను హీరోను చేసి తీసిన గొడవ చిత్రం అంతగా జనాన్ని అలరించలేక పోయినా ఈ చిత్రంలో హీరోయిన్ శ్రద్ధఆర్యకు మంచి గుర్తింపే తెచ్చి పెట్టింది. శ్రద్ధఆర్య మితిమీరిన దేహ ప్రదర్శన దీనికి కారణమనాలి. ఈ విషయాన్ని ఆమె అంగీకరిస్తుంది. గ్లామర్‌రంగంలో అవకాశాలు రావాలంటే ముఖవర్చస్సు, శరీరాకృతి ముఖ్యం. ముందు మనకు అవే అవకాశాలు తెచ్చి పెడతాయి. నా విషయంలోనూ నా ఫిజిక్ ప్లస్సయింది. గొడవ చిత్రంలో నేను వేసుకొన్న దుస్తులు నన్ను మరింత అందగత్తెలా చూపించాయి. అందాన్ని కాపాడుకోవడంలో భాగంగా మితాహారం తింటున్నాను. మనసులో కుళ్లు కుతంత్రాలుండవు. చాలా సంతోషంగా వుంటాను. ఎక్కువసేపు నిద్ర పోతాను. దీంతో ముఖం కాంతులీనుతుందంది. తెలుగు పరిశ్రమలో హీరోయిన్లను మర్యాదగా చూసుకొంటారు. ప్రస్తుతం ఇంకో తెలుగు చిత్రంలో అవకాశం వచ్చింది. నటించే చిత్రాల వివరాలు త్వరలో వెల్లడిస్తానంది.

# పాపం... ఇలియానా!





హీరో పవన్‌కళ్యాణ్ ఏది చేసినా సంచలనమే. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో పవన్‌కళ్యాణ్, ఇలియానా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం షూటింగ్‌లో హీరోయిన్‌పై పవన్‌కళ్యాణ్ చేయి చేసుకొన్నాడట. దీంతో మనస్తాపానికి గురైన ఇలియానా ఈ చిత్ర షూటింగ్‌కు రావడం మానేసింది. దర్శకుడు త్రివిక్రమ్ ఆమెను బతిమాలి, బామాలి షూటింగ్‌కు వచ్చేట్లు చేసాడు. దర్శకులు, విలేకరులు, హీరోయిన్లను కొట్టిన రికార్డు పవన్‌కళ్యాణ్‌కు వుంది. చిరంజీవి కుమార్తె శ్రీజ భర్త శిరీష్ భరద్వాజ్‌ను పవన్‌కళ్యాణ్ కొట్టాడనే పుకార్లు వున్నాయి. వీరి లవ్ ఎఫైర్ తెలుసుకొని వార్నింగ్ ఇవ్వడానికి వెళ్లి అతనిపై చేయి చేసుకొన్నాడట. ఖుషీ చిత్రం షూటింగ్‌లో దర్శకుడు ఎస్.జె. సూర్యను, భూమికను కొట్టినట్లు వార్తలొచ్చాయి. తాను ఆవేశపరుడ్ని అని చెప్పుకొనే పవన్‌కళ్యాణ్ ముందు తనను తాను సంస్కరించుకొని ఆ తర్వాత 'కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్'ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది.



# ద్వితీయ వర్ధంతి

ఎందరికో చేయూతగా, సహాయకారిగా,
ఆత్మీయురాలిగా ఎన్నో జీవితాలలో వెలుగు నింపిన.
మహా మనీషి కీ॥శే॥ బొల్లినేని వెంకమ్మ గారి
ద్వితీయవర్ధంతి సందర్భంగా
వారిని హృదయపూర్వకంగా స్మరించుకుంటూ...
వారి పవిత్రాత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని అర్థిస్తూ...

కీ॥శే॥ బొల్లినేని వెంకమ్మ
మాముడూరు, చేజర్ల మండలం, నెల్లూరు జిల్లా.
జననం: 1-7-1922 మరణం: 26-12-2005

| | | | |
|---|---|---|---|
| కుమారులు : | కోడళ్ళు | మనుమలు - | మనుమరాళ్ళు |
| బొల్లినేని క్రిష్ణయ్య ,ME.,ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే | సుజాత | | ఐశ్వర్య |
| బొల్లినేని శీనయ్య,MSc.,Ag. | యమున | సందీప్ | డా॥హరిణి- డా॥అశోక్ |
| డా॥బొల్లినేని భాస్కరరావు,M.S.,DNB. CT Surgeon | రాజశ్రీ | అభినయ్, అద్విక్ | |
| కుమార్తెలు | అల్లుళ్ళు | గిరి - శివమాల- శశాంక్,రోహన్ | (మునిమనుమలు) |
| తాళ్లూరు లలితమ్మ | పెంచలనాయుడు | సురేష్-పద్మజ సంహిత,శ్రీరిషి (మునిమనుమలు) | రావి జ్యోతి-బాలాజి అవినాష్,శౌర్య |
| చప్పిడి పద్మమ్మ | డా॥జనార్ధననాయుడు. | | |

# ఉత్తరక్రియలు



మంచి మనిషి, మా ఇంటి దైవం, మా తల్లి గారైన

## శ్రీమతి ఆల్తుర్తి రామసుబ్బమ్మ గారు

తేది 10-12-2007 సోమవారం నాడు స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు చిర శాంతిని కలుగచేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తర క్రియలు**

తేది 25-12-2007 మంగళవారం రాత్రి శిలాప్రతిష్ఠ
తేది 26-12-2007 బుధవారం బ్రాహ్మణ బియ్యాలు (పెద్దకర్మ)

నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, కొత్తపాళెం గ్రామంలోని
మా స్వగృహామునందు జరుగును.
కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.
(ఫోన్ : 0861-2377743, సెల్ : 9849291258)

**కుమార్తెలు - అల్లుళ్ళు**

హైమావతి - చీకవోలు కోటేశ్వరరావు
ఇందిర - తోటపల్లి భాస్కరయ్య
రాజ్యలక్ష్మి - నిడిగంటి రవీంద్ర

**కుమారులు - కోడళ్లు**

----------- - అల్లుర్తి సులోచనమ్మ
W/o (Late) ప్రకాశం నాయుడు
ఆల్లుర్తి రాఘవులునాయుడు - శైలజ
ఆల్లుర్తి సుబ్బరామనాయుడు - శ్రీలక్ష్మి
ఆల్లుర్తి నాగేశ్వరరావు - సీతారామమ్మ

శ్రీమతి ఆల్తుర్తి రామసుబ్బమ్మ
మరణం: 10-12-2007

మరియు మనుమలు - మనుమరాండ్రు.

# రాజకీయ రాజర్షి మీరు...



నెల్లూరు రాజకీయ గీతిక పై
ఎన్ని కొత్త ముఖాలొచ్చి వెళ్లినా
రాజకీయ సత్య దర్శనంలో
రాజర్షి మీరు...
ప్రచండ రాజకీయ తుఫానులను
కలిపేసుకొన్న మహా సముద్రం మీరు...
వసంతం... వసంతం కాదు
పూలు నిట్టూర్పులు విడిచే ఋతువు
రాజకీయ దుర్గమ పర్వత శ్రేణుల్లో
నడచి... ప్రజాభిమానంతో
లోక్‌సభ, రాజ్యసభ
శాసనసభ, శాసన మండలి
శిఖరస్కంధాలు అధిరోహించిన
'జన ప్రియులు' మీరు...
మీ ఆదర్శపు ప్రజా జీవితంలో
'ఇంద్ర ధనస్సు' ఎస్వీ యూనివర్సిటీ
గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం

ఈ శుభవేళ - శుభాకాంక్షలతో...

మీ....

**కొల్లి లక్ష్మీశ్రీధరరెడ్డి**

స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్
హైదరాబాదు



Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.